క్లుప్తంగా

169 మందికి నేత్ర పరీక్షలు


కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాలమిస్టు

కె.కోటపాడు: సూదివలసలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఆదిరెడ్డి సన్యాసినాయుడు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ నేత్ర ఆస్పత్రి అప్తాలమిస్టు సాయికృష్ణ, మానస 169 మందికి నేత్ర పరీక్షలు చేశారు. వీరిలో 32 మందిని ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసి ఆస్పత్రికి తరలించారు. గ్రామపెద్దలు వర్రి సన్నిబాబు, నాయుడు, బాలాజీ, క్యాంప్ కోఆర్డినేటర్ స్వాములు, సంతోషి, గాంధీ పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ భవనం ప్రారంభం


ప్రారంభించనున్న అదనపు భవనం

నర్సీపట్నం: ఏరియా ఆస్పత్రిలో నిర్మించిన వైఎస్సార్ భవనాన్ని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శుక్రవారం ప్రారంభిస్తారని ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎం.నీలవేణిదేవి తెలిపారు. నాడు –నేడు పథకంలో ప్రభుత్వం రూ.8.5 కోట్లతో అదనపు భవనాన్ని నిర్మించిందన్నారు. ఈ భవనంలో ఓపీ, సదరం, మార్చురీ విభాగాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.

రామాలయ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

గొలుగొండ: సిహెచ్.నాగాపురంలో రామాలయ పునర్నిర్మాణం కోసం సర్పంచ్ యలమంచిలి రఘురాం భూమిపూజ చేశారు. గ్రామంలో వందేళ్ల క్రితం నాటి రామాలయం జీర్ణోద్ధరణ దశకు చేరుకోవడంతో దీన్ని స్థానే నూతన ఆలయ నిర్మాణానికి సంకల్పించారు. దీని నిర్మాణానికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ కృషితో టీటీడీ నుంచి రూ.10 లక్షలు మంజూరైనట్లు సర్పంచ్ తెలిపారు. యర్రా నాగేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

18న ఇన్‌చార్జి ఎంపీపీగా రాజారామ్ బాధ్యతలు


మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీపీ రాజారామ్

మాడుగుల: ఈ నెల 18న ఇన్‌చార్జి ఎంపీపీగా రాజారామ్ బాధ్యతలు చేపట్టనున్నారని ఎంపీడీవో ఆర్. కాశీప్రసాద్ గురువారం తెలిపారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీపీ రాజారామ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హాజరు కానున్నారన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ కార్యవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

లక్ష్య సాధనతో విజయం


విద్యార్థులకు కార్పెట్లు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, డాక్టర్ వరహాలరాజు

నర్సీపట్నం: లక్ష్యంగా దిశగా సాధన చేస్తే తప్పనిసరిగా విజయం సాధిస్తారని గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి, డాక్టర్ వరహాలరాజు విద్యార్థులకు సూచించారు. ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువులను గౌరవిస్తూ క్రమ శిక్షణతో సాధన చేస్తే విజయం దక్కుతుందన్నారు. ఇష్టపడి చదివి శతశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం ప్రభుత్వం సరఫరా చేసిన కార్పెట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెర'వే'రిన కల..!

- రూ.6 కోట్లతో 2.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ
- చేతులెత్తేసిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు
- హామీ ఇవ్వకపోయినా చేసి చూపించిన ఎమ్మెల్యే గణేష్
- సంతోషం వ్యక్తం చేస్తున్న నర్సీపట్నం ప్రజలు


చకచకా సాగుతున్న తారురోడ్డు పనులు


ప్రత్యామ్నాయ తారు రోడ్డు

నర్సీపట్నం: దినదినాభివృద్ధి చెందుతున్న నర్సీపట్నం మున్సిపాలిటీ మెయిన్‌రోడ్డులో వాహనాల రద్దీతో నిత్యం ట్రాఫిక్ సమస్య కొన్నేళ్లుగా జఠిలంగా మారింది. ఈ నేపథ్యంలో రోడ్డు విస్తరణ గురించి ప్రజలకు మాట ఇవ్వకపోయినా.. పట్టణాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రత్యామ్నాయ రోడ్డు విస్తరణకు సంకల్పించారు. ఈ మేరకు వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పెదబొడ్డేపల్లి వరకు ఈ రోడ్డు విస్తరణ పనులు చకచకా సాగుతున్నాయి. టీడీపీలో సాధ్యం కానీ రోడ్డు విస్తరణ నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నెరవేరుతుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ పాలనలో శిలాఫలకంతో సరి!

40 ఏళ్లుగా నియోజకవర్గాన్ని శాసిస్తున్న మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు 2018 నవంబర్‌లో ప్రత్యామ్నాయ రోడ్డు విస్తరణకు శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నారు. ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ రోడ్డు విస్తరణ ఆవశ్యకతను ఎమ్మెల్యే గణేష్ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఏడాది క్రితం మెయిన్‌రోడ్డుతోపాటు ప్రత్యామ్నాయ రోడ్డు విస్తరణకు శంకుస్థాపన చేశారు. సీఎం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మున్సిపల్ అధికారులు రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టారు. ప్రజాభీష్టం మేరకు 30 అడుగుల నుంచి 40 అడుగుల మేర రోడ్డును విస్తరిస్తున్నారు. వేంకటేశ్వరస్వామి ఆలయం కొత్తవీధి మీదుగా పెదబొడ్డేపల్లి మెయిన్ రోడ్డుకు కలుపుతూ రూ.6 కోట్లతో 2.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ రోడ్డు అందుబాటులోకి రావడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరనుంది.

మాట ఇవ్వకపోయిన రోడ్డు వేశా...



ప్రజలకు మాట ఇవ్వకపోయినా రోడ్డు విస్తరణ పూర్తి చేశాను. రోడ్డు విస్తరణకు అడిగిన వెంటనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులు మంజూరు చేశారు. మాటల ప్రభుత్వం కాదు, మాది చేతల ప్రభుత్వం. త్వరలోనే మెయిన్ రోడ్డు విస్తరణ పూర్తి చేస్తాం. రూ.10 కోట్లతో మున్సిపాలిటీలోని సీసీరోడ్లు వేశాం. ప్రజల ఆశీస్సులతో నర్సీపట్నాన్ని మరింత అభివృద్ధి చేస్తా. – పెట్ల ఉమాశంకర్ గణేష్, ఎమ్మెల్యే, నర్సీపట్నం

చూడముచ్చటైన రహదారి



రహదారి చూస్తే చూడ ముచ్చటేస్తోంది. ప్రస్తుతం మెయిన్ రోడ్డులో ప్రయాణించాలంటే నరకం చూస్తున్నాం. ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య ఉండదు. నిత్యం రాకపోకలు సాగించే మాలాంటి వారికి ఎంతో ప్రయోజనకరం. – దన్నిన నానాజీ, చెట్టుపల్లి

పొలాలకు విలువ పెరిగింది..



ఎమ్మెల్యే గణేష్ తీసుకున్న నిర్ణయంతో మా ప్రాంతంలో పొలాల విలువ మరింత పెరిగింది. రహదారి నిర్మాణంతో ప్రజలకే కాకుండా ఈ ప్రాంత రైతాంగానికి మేలు చేకూరింది. తక్కువ సమయంలో సులువుగా టౌన్‌లోకి వెళ్లేందుకు ప్రత్యామ్నాయ రోడ్డు దోహదపడుతుంది. – బంటు నాగరాజు, ఓఎల్.పురం

వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీల్లో మాడుగులకు సముచిత స్థానం

మాడుగుల రూరల్: వైఎస్సార్‌సీపీ 17 అనుబంధ సంఘాలకు సంబంధించి జిల్లా విభాగాల్లో మాడుగుల నియోజకవర్గం నుంచి పలువురికి సముచిత స్థానం లభించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కమిటీ శుక్రవారం రాత్రి నియామక జాబితా విడుదల చేసింది. మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా ఈర్లె అనురాధ(కె. కోటపాడు జెడ్పీటీసీ), రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా యర్రా అప్పారావు(చీడికాడ), ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా శోలం రమేష్(మాడుగుల)లను రెండోసారి నియమించారు. బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నాగిరెడ్డి శతారినాయుడు (దేవరాపల్లి), జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా గొర్రుపోటు రామలక్ష్మి, కార్యదర్శిగా గొర్రుపోటు సుధారాణి, సంయుక్త కార్యదర్శిగా లాలం శారద, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శులుగా ఎస్.కె. నాజర్‌వల్లీ, అహ్మద్ ఉన్నీసా, సంయుక్త కార్యదర్శిగా ఎస్.కె. కాలీషా, జిల్లా పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షురాలిగా లెక్కల విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా టోకూరు రాజుబాబు, కార్యదర్శులుగా చుక్కా అప్పలనాయుడు, ఎడ్ల కళావతి, సంయుక్త కార్యదర్శులుగా బుగత రాజేశ్వరి, వేచలపు దొరబాబు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శిగా బంగారి సల్మాన్‌రాజు, కార్యదర్శులుగా యర్రంశెట్టి శ్రీను(శ్యామూల్), కుంచల నాగరాజు(జాన్ డేవిడ్), దేముడు (డేవిడ్ రాజు), వెంకట్రావు (దేవకుమార్), సంయుక్త కార్యదర్శిగా ఈటి వరలక్ష్మి, సాంస్కృతిక విభాగం కమిటీ ప్రధాన కార్యదర్శిగా మల్లువలస జానకి, కార్యదర్శులుగా పేలూరి శ్రీనివాసరావు, సరిపల్లి వెంకట కొండలరావు, సంయుక్త కార్యదర్శిగా ఎం. జయరాజ్, ఎస్సీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా కుదర నాగేశ్వరరావు, కార్యదర్శులుగా చీకటి అప్పారావు, కడారి రాజు, సంయుక్త కార్యదర్శులుగా యడ్ల కళావతి, ఎం. నవీన్‌కుమార్, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శులుగా గెడ్డల జయరాజు, టోకూరు రాజుబాబు, కార్యదర్శులుగా పోడెల నానిబాబు, కిముడు దేముడుబాబు, కిముడు హైందవ గుప్తేశ్వరి, సుకురు పోతురాజు, జి. మహేష్, తీడ దేముడు, సంయుక్త కార్యదర్శులుగా పోడెల వీరాంజనేయులు, బండి గుర్రమ్మ, తుర్రె ఈశ్వరరావు, తుర్రె చినరాజుబాబు, సోమలు రాజు, ఈటి వరదమ్మ, విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడిగా రొంగలి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులుగా కొత్తపల్లి శ్రీనివాస్, మిర్తాపాటి అశోక్, సంయుక్త కార్యదర్శులుగా గోకాడ రాజేష్, శిష్టల శ్రీనివాస్, వాణిజ్య విభాగం కార్యదర్శిగా కె.వి.శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా కె. శ్రీనివాస్, కె. భాస్కరరావు, చేనేత విభాగం ప్రధాన కార్యదర్శిగా నీలి ఉమామహేశ్వరరావు, కార్యదర్శిగా కోడెదాసు వెంకన్న, సంయుక్త కార్యదర్శులుగా చిల్లూరి రమేష్, కోసూరి రాము, యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా కోట్యాడ భాస్కర్, సంయుక్త కార్యదర్శులుగా దాసరి మంగునాయుడు, చలుగు రామచంద్రప్రసాదు, వాసిరెడ్డి సత్యనారాయణ, సేవాదళ్ కమిటీ కార్యదర్శులుగా ఈర్లె చైతన్య, కె. జగదీష్, సంయుక్త కార్యదర్శిగా యర్రంశెట్టి వెంకట్రావు నియమితులయ్యారు. వీరంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

చోడవరం నియోజకవర్గానికి పెద్దపీట..

చోడవరం: వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీలను ఆ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ప్రకటించింది. ఈ కమిటీల్లో చోడవరం నియోజకవర్గం నుంచి పలువురు నాయకులకు సముచిత స్థానం దక్కింది. పార్టీ జిల్లా సేవాదళ్ విభాగం అధ్యక్షుడిగా చోడవరం మండలానికి చెందిన మొల్లి సోమునాయుడు, ప్రధాన కార్యదర్శిగా మజ్జి చిట్టిబాబు, సంయుక్త కార్యదర్శులుగా సుంకర గాంధి, మైచర్ల కనకరాజు నియమితులయ్యారు. జిల్లా పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షుడిగా జోగా కొండబాబు, ప్రధాన కార్యదర్శిగా శిరుచోళ్ల గణపతినాయుడు, కార్యదర్శులుగా కూర్మదాసు మాలిబాబు, గుమ్మాల గణేష్, సంయుక్త కార్యదర్శులుగా రెడ్డి లోవరాజు, వెంటమ్‌శెట్టి సురేష్, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడిగా శానాపతి సత్యారావు, ప్రధాన కార్యదర్శులుగా పెదిరెడ్ల శివ, యర్రంశెట్టి సత్యారావు, కార్యదర్శిగా గొంప అప్పారావు, సంయుక్త కార్యదర్శిగా మొల్లి అప్పలనాయుడు, ఎగ్జిక్యూటివ్ సభ్యుడుగా యల్లపు సన్యాసినాయుడు, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా పేర్లె రామకుమార్, కార్యదర్శులుగా ఎం. దొరబాబు, సూరిశెట్టి నాగ దుర్గ గోవింద, పిల్లల గోవింద, కార్యదర్శిగా యన్నిశెట్టి రవికుమార్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా గూనూరు శంకరరావు, కార్యదర్శిగా గొర్లె బుజ్జి, సంయుక్త కార్యదర్శులుగా లెక్కల వెంకట్రావు, రొంగలి అప్పలనాయుడు, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా అల్లాడ భవానీ, కార్యదర్శిగా నారాయణమ్మ, సంయుక్త కార్యదర్శిగా మళ్ల శారద, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా కోన లోవరాజు, ప్రధాన కార్యదర్శిగా కోరుకొండ రమణ, కార్యదర్శులుగా గాడి నాగేశ్వరరావు, కణితి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా చిన్నం నాగరాజు, నందికోళ్ల గంగారావు, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడుగా షేక్ రహమాన్(చోడవరం), సంయుక్త కార్యదర్శిగా ఎస్కే రహమాన్ (వెంకన్నపాలెం), క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కెనాడ రాజశేఖర్, కార్యదర్శులుగా బైపా రమణ, దాడి నిరీక్షణరాజు, సంయుక్త కార్యదర్శిగా గుమ్మడు బాలరాజు, జిల్లా కల్చరల్ విభాగం ఉపాధ్యక్షురాలిగా గల్లాదేవి, ప్రధాన కార్యదర్శులుగా గులిమి గణేష్, పేలూరి త్రిమూర్తులు, కార్యదర్శులుగా పరవాడ లక్ష్మణదొర, మిరియాల రాజారావు, గంగారపు తులసి, రెడ్డి వెంకరమణ, ఐటీ విభాగం కార్యదర్శులుగా కె. ముసిలినాయుడు, చుక్కా సత్తిబాబు, సంయుక్త కార్యదర్శులుగా బోయి త్రినాథ్, ఎస్. చిరంజీవి, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా అరిగెల పవన్, ప్రధాన కార్యదర్శులుగా వాలిమి సూకరాజు, బాణం రాజారావు, కార్యదర్శులుగా వంజరి గంగరాజు, సుర్ల సూకరాజు, లోవరాజు, గర్రింజి గంగరాజు, సంయుక్త కార్యదర్శిగా రుత్తల దేముడు, కొద్దాం దేముడు, మెల్లిక చండిబాబు, తోకల వరహాలు, బర్సింగి రామదాసు, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా మైచర్ల దేవీప్రసాద్, కార్యదర్శులుగా శానాపతి గణేష్, తమడాల రమేష్‌బాబు, సంయుక్త కార్యదర్శులుగా యల్లపు యోగేష్, సీతా సంతోష్, జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శిగా ఉప్పలబాబు, నూతిగట్టు నాగ సాగర్, కార్యదర్శులుగా కేదారిశెట్టి రమేష్, ఉప్పల కృష్ణాజీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పి. జగదీష్, జిల్లా వీవర్స్ విభాగం ప్రధాన కార్యదర్శిగా దొడ్డి సురేష్, కార్యదర్శిగా ఇమంది మహాలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా పడాల మల్లికరాణి, కాకర్ల లోవరాజు, జిల్లా వైఎస్సార్టీయూసీ విభాగం ప్రధాన కార్యదర్శిగా జూరెడ్డి పృథ్వీరాజ్ నియమితులయ్యారు. కొత్తగా నియమితులైన వారిని పార్టీ శ్రేణులు అభినందించాయి.

నర్సీపట్నం నియోజకవర్గం నుంచి పలువురికి చోటు

నర్సీపట్నం: జిల్లా అనుబంధ విభాగాల కమిటీలను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 17 కమిటీల్లో నర్సీపట్నం నియోజకవర్గం నుంచి పలువురికి చోటు లభించింది. జిల్లా బీసీ సెల్ కమిటీ జనరల్ సెక్రటరీగా పెట్ల అప్పలనాయుడు, సెక్రటరీలుగా పాము అప్పలనాయుడు, పెట్ల భద్రాచలం, జాయింట్ సెక్రటరీగా లాలం లోవరాజు, కొరుప్రోలు పని శాంతారాం, గుడివాడ లోవరాజు నియమితులయ్యారు. – క్రిష్టియన్ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా బెంజిమన్ పోలురాజు, సెక్రటరీగా జల్లూరి ప్రేమ్‌కుమార్, వర్రి సత్యనారాయణ, కిరణ్‌బాబు, జాయింట్ సెక్రటరీగా పోతురాజు – జిల్లా వైజ్ఞానిక విభాగం జనరల్ సెక్రటరీగా వైనారాయణరావు, సెక్రటరీలుగా మీసాల వెంకట్రావ్, కేతవరపు వీరబాబు, – జిల్లా యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్‌గా కన్నూరి నాయుడు, జాయింట్ సెక్రటరీలుగా పైల మహేంద్ర, సుర్ల రమణ, నల్లబెల్లి శ్రీనువాస్, – జిల్లా సేవాదళ్ కమిటీ జనరల్ సెక్రటరీగా రాయపురెడ్డి హరిష్, సెక్రటరీగా కొర్లె వరహాల పైడిరాజు, సెక్రటరీలుగా నిర్జోగి శ్రీనివాసరావు, రొంగల అర్జున్, రావుల మణికంఠ, జాయింట్ సెక్రటరీలుగా సుర్ల అప్పలనాయుడు, భీమిరెడ్డి గోవింద్‌రాజు – జిల్లా వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ విభాగ కమిటీ జనరల్ సెక్రటరీగా ఆర్.సర్వేశ్వరావు, సెక్రటరీగా జోగా రామకృష్ణ, చిటికెల వెంకటరమణ, పెట్ల వరహాల దొర – జిల్లా సాంస్కృతిక విభాగం జనరల్ సెక్రటరీగా తమరాన రాము, సెక్రటరీలుగా పిల్లా శ్రీరామూర్తి, షేక్ అమినా, – జిల్లా ఐటీ వింగ్ జనరల్ సెక్రటరీగా ఎండుర్తి సందీప్, సెక్రటరీగా మాకిరెడ్డి నాగేంద్ర, కిల్లా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీగా తొక్కల సంతోష్‌కుమార్ – జిల్లా మహిళా విభాగం కమిటీ జనరల్ సెక్రటరీగా గంటా లలిత, సెక్రటరీగా కణితి అన్నపూర్ణ, ఎం. విజయలక్ష్మి, జాయింట్ సెక్రటరీలుగా కొణతాల వరలక్ష్మి, నిర్జోగి వెంకటలక్ష్మి, దేవత అరుణ, – జిల్లా మైనారిటీ విభాగం సెక్రటరీగా సయ్యద్ సంసిద్, ఎస్‌కే జానీ, ఎస్‌కే ముస్తా, – జిల్లా పంచాయతీరాజ్ విభాగ కమిటీ జనరల్ సెక్రటరీగా గవిరెడ్డి సోమన్నదొర, సెక్రటరీలుగా పత్తి రమణ, కశిపల్లి బుజ్జి, జాయింట్ సెక్రటరీలుగా యలమంచిలి రఘురాం, శెట్టి అచ్చిరాజు, – జిల్లా రైతు విభాగ కమిటీ సెక్రటరీలుగా వర్రే పాత్రుడు, బండారు గాంధీ, జాయింట్ సెక్రటరీలుగా పోతురెడ్డి నర్సిబాబు, సుబ్బాబత్తుల రమణ, కశిరెడ్ల సత్యనారాయణ, – జిల్లా ఎస్సీ సెల్ విభాగం ప్రెసిడెంట్‌గా లోచల సుజాత, జనరల్ సెక్రటరీగా కోడి గంగరాజు, సెక్రటరీగా యాదగిరి లోవరాజు, చిట్ల అప్పలకొండ, జాయింట్ సెక్రటరీగా గుడాల కల్యాణం, కర్రి ప్రకాష్‌రావు, జిల్లా ఎస్టీ విభాగం జనరల్ సెక్రటరీగా పి.లక్ష్మణరావు, కుడా శ్రీను, చిమ్మల రాజుబాబు, బిరిజాల మల్లేశ్వరరావు, సెక్రటరీగా అల్లం గోవిందరాజులు, బండి సత్యనారాయణ, సాదిరి రాజు, బండి గంగరాజు, జాయింట్ సెక్రటరీలుగా లోతుబంది తమ్మునాయుడు, మల్లిక చంటిబాబు, – జిల్లా విద్యార్థి విభాగం సెక్రటరీ బంగారం లక్ష్మీబాబు, జాయింట్ సెక్రటరీలుగా పైల సత్తిబాబు, పోతుల సూకినాయుడు, నీలంశెట్టి శివ దుర్గా నాగు, – జిల్లా చేనేత విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా సూరిశెట్టి సురేష్, జనరల్ సెక్రటరీగా వానపల్లి సూకరాజు, సెక్రటరీలుగా బి.రమణమూర్తి, తామిశెట్టి కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలుగా కశింజెల్లి, ఎ.శ్రీనువాసరావు, రామ సత్యనారయణ, గిడుతూరి వరహాలరావులను నియమించారు.

చోడవరం నియోజకవర్గంలో రూ.10 కోట్లతో ఆలయాల అభివృద్ధి

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


రావికమతంలో మాట్లాడుతున్న ధర్మశ్రీ

రావికమతం: రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కన్నా చోడవరం నియోజకవర్గంలో టీటీడీ నిధులు రూ.10.40 కోట్లతో ఆలయాల నిర్మాణం, మరమ్మతులు వేగంగా చేస్తున్నట్టు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. రావికమతం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. గ్రామాల్లో జీర్ణోద్ధరణకు గురైన ఆలయాలను స్థానే నూతనంగా నిర్మించేందుకు, పెద్ద ఆలయాల మరమ్మతులకు టీటీడీ నుంచి ఒక్కో ఆలయానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తోందన్నారు. అన్ని నియోజకవర్గాలు కన్నా మన నియోజకవర్గానికి నాలుగు విడతల్లో 104 ఆలయాలకు నిధులు మంజూరు చేయించానన్నారు. వీటిలో శరవేగంగా నిర్మిస్తున్న 39 ఆలయాలకు సంబంధించి బిల్లులు చెల్లించారని, మరో 46 ఆలయాలు పునాదుల స్థాయిలోనూ ఉన్నాయన్నారు. మిగతావి త్వరలో ప్రారంభానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఇవి కాక రోలుగుంట మండలంలో సీజీఎఫ్ నుంచి రూ.50 లక్షలతోనూ, రావికమతం మండలం కల్యాణపులోవ పోతురాజు బాబు ఆలయాన్ని రూ.45 లక్షలతో అభివృద్ధి చేశామన్నారు.

రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు:

రావికమతం మండలంలో మరికొన్ని రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయయని ధర్మశ్రీ చెప్పారు. చినపాచిల నుంచి టి.అర్జాపురం వయా కొట్నాబిల్లి రహదారి అభివృద్ధికి రూ.6.98 కోట్ల నాబార్డు నిధులు మంజూరైనట్టు తెలిపారు. ఈ వారంలో పనులు ప్రారంభిస్తామన్నారు. కొత్తకోట నుంచి కల్యాణపులోవ వెళ్లే కాలువ రోడ్డును సీసీరోడ్డుగా అభివృద్ధి చేసేందుకు రూ.20 లక్షలు, తోటకూరపాలెం రోడ్డు నుంచి పోతలూరు రోడ్డుకు, తోటకూరపాలెంలో పాఠశాల రహదారికి జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో రూ.10 లక్షలు మంజూరయ్యాయన్నారు. రావికమతం నుంచి తోటకూరపాలెం రహదారి అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరైనా, ఒక్కరే టెండర్ వేయడంతో రీటెండర్ పిలిచారని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. రావికమతం నుంచి మరుపాక వయా నాగన్నపాలెం రహదారికి రూ.1.40 కోట్లతో పనులు ప్రారంభించామన్నారు.

చిరకాల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే గణేష్

- లింగాపురం గిరిజన ప్రాంతానికి రోడ్డు నిర్మాణం


ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో ల్యాండ్ ఎక్విజేషన్ పత్రాన్ని అందజేస్తున్న తహసీల్దార్ శ్రీరాములు

నర్సీపట్నం: మున్సిపాలిటీ లింగాపురం గిరిజన ప్రాంతానికి చిరకాలంగా ఉన్న రహదారి సమస్యను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చొరవతో పరిష్కారమైంది. ఆ ప్రాంతానికి వెళ్లేందుకు 2016లో వంతెన నిర్మించినప్పటికీ అప్రోచ్ రోడ్డు వేయకపోవటం వల్ల రాకపోకలు సాగించేందుకు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీనిపై ఎమ్మెల్యేకు మొరపెట్టుకోవడంతో అధికారులతో కలిసి గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే సమక్షంలో ల్యాండ్ ఎక్విజేషన్ పత్రాలను తహసీల్దార్ శ్రీరాములు మున్సిపల్ కమిషనర్ రవిబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి నిర్మాణానికి సహకరించాలని భూయజమాని శెట్టి రమణబాబును కోరడంతో భూమి ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. 15 సెంట్లు భూమికి రూ.10 లక్షలు చెల్లించి రహదారి నిర్మాణానికి అడ్డంకులు తొలగించామన్నారు. రమణబాబుకు ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 370 మీటర్లు పొడవు, 20 మీటర్లు వెడల్పున అప్రోచ్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, కౌన్సిలర్లు బయపురెడ్డి చినబాబు, సిరసపల్లి నాని, పార్టీ టౌన్ అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, టెంపుల్ చైర్మన్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి ఉత్తమ వలంటీరుగా సాయిలక్ష్మి


ఉత్తమ టెస్ట్ మోనియల్‌గా ఎంపికైన సాయిలక్ష్మి (ఎడమ నుంచి తొలి మహిళ)

రోలుగుంట: కొవ్వూరు నాల్గో క్లస్టర్‌లో వలంటీర్‌గా సేవలందిస్తున్న పందూరి సాయిలక్ష్మి సేవలను ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు 2022–23 సంవత్సరానికిగాను చోడవరం నియోజకవర్గం స్థాయి ఉత్తమ టెస్ట్ మోనియల్‌గా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి ప్రకటించారు. ఆమెకు గురువారం అనకాపల్లి కలెక్టరేట్‌లో డీఎల్‌పీవో మంజులావాణి, జిల్లా పంచాయతీ అధికారి శాలువాతో సత్కరించారు. ప్రభుత్వ ప్రకటించిన సేవా వజ్ర కింద రూ. 45 వేల ప్రోత్సాహకం అందజేశారు. నియోజకవర్గ స్థాయిలో ఎంపికై మండలానికి గుర్తింపు తీసుకొచ్చిన సాయిలక్ష్మిని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పోతల లక్ష్మీరమణమ్మ, సర్పంచ్ కాంతమ్మ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొర్లె వెంకటరామన్ అభినందించారు.

క్యాన్సర్ బాధిత చిన్నారికి సీఎం రిలీఫ్ ఫండ్


బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: మున్సిపాలిటీ బయపురెడ్డిపాలెంకు చెందిన కూండ్రపు హర్షిత్(11) క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. బాబుకు తల్లిదండ్రులు లక్షలు వెచ్చించి వైద్యం చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సీఎం సహాయనిధి నుంచి రూ.4.50 లక్షలు మంజూరు చేయించారు. ఈ మొత్తం చెక్కును గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వార్డు కౌన్సిలర్ బయపురెడ్డి చినబాబు, మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీషాబేగం, పార్టీ మహిళా విభాగం టౌన్ అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, నాయకులు గుడబండి నాగేశ్వరరావు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు ఆరుగుల్ల రాజుబాబు, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను పాల్గొన్నారు.

రూ.1.20 కోట్లతో ఉరకగెడ్డ వంతెన పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రమణమ్మ, ఇన్‌చార్జి ఎంపీపీ రాజారామ్

మాడుగుల: అవురువాడ పంచాయతీ వీరనారాయణం నుంచి కొండవీధికి గొరిగెడ్డపై వంతెనతో పాటు రోడ్డు నిర్మాణానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు రూ.1.20 కోట్లు మంజూరు చేశారు. ఈ మొత్తంతో చేపట్టే పనులకు జెడ్పీటీసీ సభ్యురాలు కిముడు రమణమ్మ, ఇన్‌చార్జి ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ గురువారం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ కోటి, ఎంపీటీసీ చెదల కృష్ణమ్మదొర, వైఎస్సార్ సీపీ నాయకులు తంటపు రెడ్డి బన్నీ, పశుపులేటి సూకరాజు, ఉండూరు, అచ్చింనాయుడు, కర్రి అప్పారావు, కర్రి గోవింద్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల విజేత అనకాపల్లి

నర్సీపట్నం: హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో గురువారం నర్సీపట్నంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. అనకాపల్లి, అచ్యుతాపురం, అనకాపల్లి పెట్రోల్ బంక్‌ల నుంచి మూడు జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో అనకాపల్లి టీమ్ విజయం సాధించింది. ఈ టీమ్‌కు నర్సీపట్నం జీసీసీ పెట్రోల్ బంక్ తరపున కిరణ్‌కుమార్ కెప్టెన్‌గా వ్యవహరించారు. విజేతకు సేల్ సూపర్‌వైజర్ మిశ్రా షీల్డ్ అందజేశారు. నిత్యం పని ఒత్తిడితో పని చేసే సిబ్బందికి ఆటవిడుపు కోసం, వారిలో ఉత్తేజాన్ని నింపేందుకు ఈ పోటీలను నిర్వహించామన్నారు.

ఓటర్లకు అవగాహన

నాతవరం: ఓటు ప్రాధాన్యతపై గిరిజన గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తహసీల్దార్ ఎస్.రమేష్‌కుమార్ అన్నారు. గిరిజన గ్రామాలైన ఉటమల్ల, తాళ్లపాలెంలో గురువారం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యకమంలో ఆర్‌ఐ హరి, వీఆర్వో బాబ్జి, సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.